తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
పేజీలు : 08
ఆదివారం
07 సెప్టెంబర్ 2025
Follow :

## రాష్టంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయం

**రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**4.35 కోట్ల వ్యయంతో వరంగల్ (తూర్పు)లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి**



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 6(జనంసాక్షి):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు. మిగతా వార్త మెయిన్‌లో..



## కూడా చైర్మన్‌కు బర్త్ డే విషెస్



**ఆత్మకూర్, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ స్వయంగా హైదరాబాద్‌లోని వెంకట్రాంరెడ్డి నివాసానికి వెళ్లి పూలమాల వేసి, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "ఆత్మకూరు ప్రాంతానికి ఢిల్లీ స్థాయిలో గుర్తింపు రావడానికి మీరు చేసిన కృషి అపారమైనది. మా ఊరి గౌరవం, ప్రతిష్టను దేశస్థాయిలో నిలబెట్టిన వ్యక్తి మీరు. ఆత్మకూరు సొసైటీ తరఫున, గ్రామ ప్రజల తరఫున మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు. ఇనుగాల వెంకట్రాంరెడ్డి నాయకత్వం, కృషి, ప్రజల పట్ల చూపుతున్న సేవాస్ఫూర్తిని ఎల్లప్పుడూ ఆదర్శంగా తీసుకోవాలని రవీందర్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు వనజకు ఘనంగా సత్కారం

**గూడూరు,సెప్టెంబర్06(జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దమరావంచ గిరిజన గురుకుల పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న అజ్మీరా వనజ మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడంతో శనివారం గూడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి జె. రవికుమార్,మండలంలోని ఉపాధ్యాయ బృందం అంత కలసి వనజ కు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మెమోంటో ను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కారించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

వార్త మెయిన్‌లో..



## స్నేహసుగంధం వెదజల్లిన 50వ వసంతాలు

**నెరడిగొండ, సెప్టెంబర్6 (జనంసాక్షి) :** స్నేహమంటే ఇదేరా!అంటూ ముందుకు సాగుతూ స్నేహశైలితో అందరితో ఆప్యాయంగా నవ్వుతూ పలకరించుకునే సామాజిక సేవా మనసుతో ముందుండే ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కత్తురి విశ్వనంద్ 50వ వసంతం పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు బంకీట్ హాల్లో పుట్టినరోజు వేడుకల్ని 1990-91 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఆటలు,పాటలు,సరదా కబుర్లతో వేదిక కేరింతలతో మారుమ్రోగింది. బాల్యస్మృతులను గుర్తు చేసుకుంటూ స్నేహితులు ఒకరినొకరు ఆటపట్టించుకోవడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. జన్మదిన వేడుకలో పాల్గొన్న స్నేహితులు,బంధువులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులోనూ ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని,సామాజిక సేవా రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.స్నేహబంధం సువాసనలు వెదజల్లిన ఈ వేడుక అందరికి చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## కన్నులపండువగా సాగిన నిమజ్జనోత్సవాలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్:06(జనం సాక్షి ) :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలలో పూజలు అందుకున్న గణనాథ విగ్రహాలను ,అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. గురువారం నుంచే కొన్ని గ్రామాల్లో గణనాథుడు గంగమ్మ ఒడికిచేరుకోగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున నిమజ్జనాలు జరిగాయి.శనివారం కొన్ని గ్రామాలలో గ్రామస్తులు కన్నుల పండుగ జరుపుకున్నారు వినాయక విగ్రహాలను గ్రామ శివారులోని చెరువులు,కుంటలు, కాలువలలో గణేష్ ను నిమజ్జనం చేశారు. వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాట నిర్వహించారు.భక్తులు ఫోటో వేలంలో పాల్గొన్నారు.





**ఊరేగింపుల్లో భక్తుల జోష్..**

భక్తులు వినాయకుడిని సుందరంగా అలంకరించి ఊరేగింపుగా చెరువులవైపు తరలించారు. సాంప్రదాయ వాద్యాల మ్రోగింపులు,యువత ఉత్సాహ నృత్యాలు డప్పుల సవ్వడి గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణం పండుగలా మారింది. చిన్న పిల్లలు రంగురంగుల దుస్తుల్లో పాల్గొనడం విశేషంగా మారింది. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆదేశాల మేరకు ముల్కనూర్ ఎస్సై ఎం.రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఊరేగింపులు ఎలాంటి అంతరాయం లేకుండా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చెరువుల దగ్గర పోలీసులు,ప్రత్యేక బందోబస్తు నిర్వహించి శాంతి భద్రతలను కాపాడారు. ముల్కనూర్ ఎస్సై ఎం.రాజు మాట్లాడుతూ.. భక్తుల సహకారంతో మండల వ్యాప్తంగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఎటువంటి అపశృతి జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు పూర్తయ్యాయి. ఇందులో గ్రామ పెద్దలు వాలంటీర్లు,భక్తుల సహకరించారని ఎస్సై ఎం.రాజు తెలిపారు.

స్థానిక భక్తులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గణనాథుని నిమజ్జనం ఉత్సాహాలు పండుగలా జరుగుతుంది.ఈసారి కూడా కుటుంబ సభ్యులు,పిల్లలతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉంది. గణపయ్య దీవెనలతో ప్రతి ఇంటా సుఖశాంతులు నిండాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు గణనాథుడిని దర్శించుకుని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.గణనాథుడి ఉత్సాహాలు భాగంగా ప్రతి ఇంటా సుభిక్షం,సంతోషం నెలకొనాలి అని స్థానిక నేతలు ఆకాంక్షించారు.

**ఫోటోలు ఆకర్షణగా..**

గ్రామాల్లో భక్తులు గణనాథుడిని వాహనాలపై,బండి ఊరేగింపుల్లో తీసుకువచ్చి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా భక్తులు తీసిన ఫోటోలు, వీడియోలు ఆకట్టుకున్నాయి.కొన్ని విగ్రహాలను పూలతో ఎలక్ట్రిక్ లైట్లతో ప్రత్యేకంగా అలంకరించడం విశేషం. భక్తులు విస్తృతంగా పాల్గొని గణపయ్యను చెరువుల్లో నిమజ్జనం చేస్తూ భక్తిరసాన్ని పంచుకున్నారు. చివరగా వినాయక విగ్రహాలను గంగమ్మ ఒడికిచేర్చడంతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6(జనం సాక్షి):** ఎల్లాయిగూడెం గ్రామంలోని మాధవనగర్ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా రూపిక సుమన్,ప్రధాన కార్యదర్శిగా జల్లే బాలకృష్ణ,ఉపాధక్షులుగా మగ్గిడి విష్ణు వర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సౌరపు సాంబరాజు, క్యాషియర్ గా సదిరం వినయ్, ప్రచార కార్యదర్శిగా మంచాల ప్రసన్న కుమార్, కార్యనిర్వాహక అధికారిగా మంచాల హరీష్, ఆర్గనైజర్ గా పోతరాజు రవివర్మ, గేమ్స్ లీడర్స్ గా పుటికల అఖిల్, బాకీ సాయి కుమార్, మంచాల క్రాంతి, సహాయ కార్యదర్శులుగా గాదె వాసు, మంచాల హరినాద్,ముఖ్య సలహాదారులుగారూపిక శ్రావణ్ కుమార్,మంచాల జనార్దన్, మంచాల అమరేష్, జైరాం, మంచాల గణేష్,కార్యవర్గ సభ్యులుగామంచాల భరత్, టేకుల తరుణ్, సందీప్, జీవన్, వీరేష్, అరుణ్, మహేష్, వంశీ, పృధ్వి, జాన్ పాల్, మంచాల సిద్దులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ప్రజా పాలన ప్రజలు మెచ్చిన పాలన



**బచ్చన్నపేట సెప్టెంబరు 6 ( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రం లోకి వచ్చిన అనతి కాలం లోనే డైనమిక్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజా పాలను ప్రజలు పాలన అని మాజీ ఎంపీటీసీలు పుష్ప బాలకిషన్ గౌడ్. అల్వాల రాధా ఎల్లయ్య. వార్డ్ మెంబర్ కోడూరు మహాత్మ చారి అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డు దారుడు పిల్లి ఆంజనేయులు డీలర్ షాపులో సన్న బియ్యం తీసుకున్న అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదలకు ప్రజా పాలనలో 200 యూనిట్ల వరకు కరెంట్ ఫ్రీ. 500 రూపాయలకు గ్యాస్ బండ. రాజీవ్ యువశక్తి. ఇందిరమ్మ ఇల్లు. మహిళలకు ఉచిత బస్సు. కొత్త రేషన్ కార్డులు. సన్న బియ్యం. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని గత 10 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మిలాపురం సిద్దులు. సందెల రాము తదితరులు ఉన్నారు

# ఘనంగా కుడా చైర్మన్ ఇనగాల జన్మదిన వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో నిర్వహించిన వేడుకలకు అభిమానులు కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చారు. ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి బొచ్చు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్, గంద్ర శంకర్, రమేష్ ,మార్త బిక్షపతి, వైనాల శంకరయ్య, మడికొండ సంపత్, శ్రీను, నలుబోల కృష్ణయ్య, ఒంటేరు రామ్మూర్తి, బొచ్చు చందర్, అనంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవానుగ్రహముంటేనే అన్ని రంగాలలో విజయం సాధిస్తాం

## కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** దైవానుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో రాణిస్తామని కూడా చైర్మన్ ఇనకాల వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రం లోని గుడప్పాడు క్రాస్ రోడ్డు వద్ద రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి బైక్ ర్యాలీ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ యువకులు కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు నినాదాలతో జాతీయ రహదారి మారి మోగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా టైగర్ ఇనగల వెంకట్రాంరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ యువత నినాదాలతో జాతీయ రహదారి దద్దరిల్లింది. ర్యాలీగా పంచ లింగాల శివాలయము కు చేరుకొని వేద పండితులు వేదమంత్రోచనాలతో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అవంతి రెడ్డి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో విశేష పూజలను నిర్వహించారు. గౌడ సంఘం కార్యాలయంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి పూజలు నిర్వహించినానంతరం జన్మదినం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీ కేకును కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి కట్ చేసి ప్రజలందరికీ స్వయంగా తినిపించారు. అలాగే పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ ఆ భగవంతుని అనుగ్రహముతోటే నా రాజకీయ ప్రస్థానం ఆత్మకూరు మండల కేంద్రం నుంచే మొదలైంది అన్నారు. కూడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టడం కూడా ఆ భగవంతుని అనుగ్రహమేనని నిత్యజీవితంలో దైవ నామస్మరణ అందరిని రక్షిస్తుందన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు ఆ భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో తులతూగాలని రేణుక ఎల్లమ్మ దేవతను వేడుకున్నారు. గౌడ సంఘం పెద్ద మనుషులతో కలిసి భారీ కేకును కట్ చేసి అందరికీ స్వయంగా తినిపించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, గౌడ సంఘం అధ్యక్షులు పొగాకుల కొమురయ్య, గౌడ సంఘం పెద్దమనుషలు గుర్రం ప్రభాకర్, పొగాకుల రమేష్, ఏరుకొండ పైడి, మాజీ సర్పంచులు నాగేల్లి సామెల్, కంచె కుమారస్వామి, ఉడుత సంగీత మహేందర్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఉడుత రాజేందర్, నీల రాజు, ఎన్నపురెడ్డి నాగరాజు, రాంబాబు, పరుమయ్య, శరబంధం,అర్షం కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిర్ధారణే నివారణకు మార్గం

## మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6, (జనంసాక్షి)**సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం అని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. శనివారం నెన్నెల మండలం మైలారం, గొల్లపల్లి గ్రామాలలో క్షయ వ్యాధి నిర్దారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ, తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈవ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈశిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల అనంతరం తీసుకొస్తామని తెలిపారు. మొత్తం 118 మందిలో 52 మందిని పరీక్షల నిమిత్తం పంపించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, హెచ్ఐవి, హెపటైటిస్ బి,సీ, క్షయ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుశీల, హెల్త్అసిస్టెంట్ రాజ్ కుమార్, ఎంఎల్హెచ్పి లు శ్రావణి, కావ్య, సంధ్య, ఆర్బిఎస్కే సిబ్బంది ఫార్మాసి రుక్మిణి, ఏఎన్ఎంలు, స్వప్న, గంగా, చంద్రకళ ఆశా కార్యకర్తలు శైలజ, కిరణ్ కుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణకు అతిధ్యం ఇచ్చిన నాతరి స్వామి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6, (జనంసాక్షి)**ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి అతిధ్యం ఇచ్చారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండల సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వికలాంగుల సమావేశానికి హాజరైన అనంతరం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి నివాసం కన్నాలలో మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం జైపూర్ సమావేశానికి బయలుదేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లారపు చిన్న రాజం, ఎంఆర్పిఎస్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, చెన్నూరి సమ్మయ్య, రామగిరి మహేష్, అయిల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ పాఠశాలలో మెడికల్ క్యాంప్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ రోడ్ లోగల సాంఘికసంక్షేమ పాఠశాల కళాశాలలో సీజనల్ వ్యాధులదృష్ట్యా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరి గింది.ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనతని గుర్తించడానికి ఐదవ తరగతి పిల్లలందరి కీ 50 మందికి రక్త శాతాన్ని గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టేషన్ఘన్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హస్నా, ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజయ్ కుమార్ , సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్ సత్యనారాయణ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేషన్ అధికారి డాక్టర్ సుధీర్ వంటశాలను, భోజన శాలను విద్యార్థుల వసతి గృహా న్ని, మరుగుదొడ్లను సందర్శించి మెరుగైన ఆరోగ్యకరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ కి సలహాలు చేసినారు.

# సమస్యలు పరిష్కరించిన ఎంపీకి కృతజ్ఞతలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6, (జనంసాక్షి)**రాష్ట్రంలో యూరియాతో ఇతర సమస్యలను పరిష్కరించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు బెల్లం పల్లి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం ఆదేశానుసారం బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు మాట్లాడుతూ తెలంగాణలో యూరియా కోసం రైతులు ఇబ్బందులను గమనించి పార్లమెంట్లో ప్రస్తావించడం, సమస్య పరిష్కరించడం. సింగరేణి కార్మికులకు పెన్షన్ పెంచాలని పలుసార్లు పార్లమెంట్లో గళం ఎత్తడం, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్లమెంట్లో మాట్లాడడం, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి పట్టణాల్లో పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపాలని పార్లమెంట్లో మాట్లాడి, పలు ఎక్స్ప్రెస్ రైలు ఇక్కడ ఆగేటట్టు మాట్లాడిన గొప్ప ప్రజాప్రతినిధి అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలపై గళం ఎత్తి ప్రజలకు ఎంతో మేలు చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటా రన్నారు. ముఖ్యంగా బెల్లంపల్లి ప్రాంత ప్రజలు తరపున వందేభారత్ రైలు బెల్లంపల్లిలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గెల్లీ జయరాం యాదవ్, కటకం సతీష్, గెల్లీ రాజలింగు యాదవ్, రోడ్డ శ్యామ్, జావిద్ ఖాన్, పోతరాజుల శ్రీనివాస్, మహమ్మద్ ఓజీయూర్, పూర్ణచందర్, పోతరాజుల మంగమూర్తి, రాజరత్నం, టీ లక్ష్మణ్ చారి, దెబ్బట రమేష్, కృష్ణ మోహన్, పీకే లక్ష్మణ్, మమ్మద్ ఇక్రుద్దీన్, ఖాజా పాషా, అల్లం కిషన్, గుండేటి కొండేటి సది, మత్తమరి జగన్, ఓద్ధి సమ్మయ్య, బబ్బులు, రాజనరుసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు రిపోర్టులతో ఉద్యోగులపై యాజమాన్యం వేధింపులు



**శ్రీరాంపూర్(జనంసాక్షి)**: ఏరియా సింగరేణి ఎస్ఆర్పీ3 గనిలో సెప్టెం బర్ 5వ తేదీన ఉదయం షిఫ్టులో తాడు జట్కా రావడంతో రాజేష్ అనే ఉద్యోగి కిందపడి చేయి విరగిన ప్రమాదాన్ని దాచిపెట్టి నడుచుకుంటూ వెళ్తూ జారిపడ్డాడు అనే తప్పుడు రిపోర్టు తయారు చేసి పంపించారని,ఇలాంటి తప్పుడు రిపోర్టుల ద్వారా యాజమాన్యం కార్మికులపై వేధింపులు చేస్తూ,సత్యాన్ని వక్రీకరిస్తూ కార్మికుల ప్రాణాలను హేళన చేస్తున్నారని గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య,కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా,ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు ఆరోపించారు.వారు మాట్లాడుతూ గాయపడిన ఉద్యోగిని హాస్పిటల్లో కలిసి పరామర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నామని,ఖాళీ టబ్బులను గులాయి నుండి ఆబేస్ (పైకి) చేసే సమయంలో అండర్ మేనేజర్ స్వయంగా అక్కడ ఉన్న ట్రామర్ కు సహాయం చేయమని రాజేష్ ని బలవంతం చేశారని,రాజేష్ ఆ సమయానికి వేరే గులాయిలో లైన్ రిపోర్ట్ ఉందని చెప్పినా పట్టించుకోకుండా నువ్వు పట్టుకో అని ఒత్తిడి చేయగా తాడు జట్కా రావడంతో రాజేష్ కిందపడిపోయి చేయి విరిగినదని, గాయపడ్డ రాజేశ్ కి అండర్ మేనేజర్ కనీసం సహాయం చేయకుండా వేరే వ్యక్తిని పిలిపించి పైకి లేపించారని, ప్రమాదంలో ఉన్న కార్మికుడి ప్రాణానికి సహాయం చేయాల్సిన బాధ్యతను నిర్లక్ష్యం చేసి,మొండి వైఖరితో వ్యవహరించారన్నారు.ఘటనను రక్షణాధికారి, మేనేజర్ తెలియజేసినా వారు నిజాన్ని దాచిపెట్టి నడుచుకుంటూ వెళ్తూ జారిపడ్డాడు అనే తప్పుడు రిపోర్టు తయారు చేసి పంపించారని,ప్రమాద విషయం ఏరియా రక్షణాధికారికి తెలియజేసిన కూడా యాజమాన్యం మొండి వైఖరితో వ్యవహరిస్తోందని,కార్మికుల ప్రాణాల భద్రత కంటే తప్పుడు రిపోర్టులు కప్పిపుచ్చడమే ముఖ్యమని భావిస్తున్న యాజమాన్యం వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గాయపడిన ఉద్యోగిని పరామర్శించిన వారిలో ఏఐటీయూసీ జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్,బద్రి బుచ్చయ్య,కార్యదర్శి గునిగంటి నర్సింగ్ రావు ట్రేడ్స్ మెన్ ఇంచార్జ్ సురేష్ నాయకులు మోహన్ శ్రీనివాస్ యాదగిరి తదితర నాయకులు ఉన్నారు.

## జెసిబి ఓనర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**కొత్తగూడ సెప్టెంబర్ 6 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక గ్రామపం చాయతీ ఆవరణంలో శనివారం కొత్తగూడ,గంగారం మండలాల్లో ఉన్న జెసిబి యజమానుల సమావేశంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో నూతనంగా ఉమ్మడి మండలాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎస్ .కె.యాకూబ్ పాషా ను, ప్రధాన కార్యదర్శిగా పెద్దల్లా పురం గ్రామానికి చెందిన కోనూరు అశోక్ ను, కోశాధికారిగా ఓటాయి గ్రామానికి చెందిన రామును, ఉపాధ్యక్షులుగా గుంజేడు గ్రామానికి చెందిన రమేష్ ను,సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన రవి అదేవిదంగా కార్యవర్గ సభ్యులుగా కే మహేందర్, శంకర్,శ్రీరాములను ఎన్నుకోవడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



**మహబూబాబాద్ బ్యూరో , సెప్టెంబర్ 06(జనం సాక్షి):**గురుపూజోత్సవ వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ భవన్లో ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులైన డాక్టర్ వూరె గురునాథ రావు, శ్రీవాణి దంపతులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ వీరన్న, డాక్టర్ ఎం. అర్జున్ రెడ్డి, పీ. వీ. ప్రసాద్, లేడీ లయన్ ఎం. సుధార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులకు బోధన అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. టీచర్ బోధించే పాఠాలకు తోడు వారు అనుసరిస్తారని చెప్పారు. ఏ స్థాయికి ఎదిగినా పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. అన్ని విధాల అర్హత కలిగిన డాక్టర్ వూరె గురునాథ రావు, ఆయన సతీమణి శ్రీవాణి లను సన్మానించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నవాబ్, ముంతాజ్ దంపతులను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రామసహాయం వెంకట్ రెడ్డి, కొండపల్లి కేశవరావు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఏకాంబరం, లేడీ లయన్స్ బి. శారదా, రాగసుధ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉపాధ్యాయులు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06(జనంసాక్షి):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాది వేస్తారని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరెస్పాండెంట్ ఈదునూరి సారంగరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువే విద్యార్థులకు ఆదర్శ దైవమని, గురువు చూపిన బాటలో విద్యార్థులు నడిచినట్లైతే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాది వేస్తారని, అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు నిర్విరామంగా పనిచేస్తారని తెలిపారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సల్ల రమేష్, పి.రామలక్ష్మి, రజిత, గౌతం కుమార్, శ్రావణి, రజిత, సుదీప పాల్గొన్నారు.

## కన్నాల పంచాయతీలోని భూ కబ్జాలు నివారించాలి
### రైతు, కార్మిక సంఘాల ఐక్య వేదిక



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని భూ కబ్జాలను నివారించాలని రైతు, కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కన్నాల శివారులో 60 సర్వే నెంబర్లో 55 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుందని, ఇట్టి ప్రభుత్వ భూమిని ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమి ఇతర సర్వే నంబర్లలో వందల ఎకరాలు ఉందని, కొంతమంది బడా వ్యాపారస్తులకు, ప్రజాప్రతినిధులకు లావని పట్టా చేశారని, దీనివల్ల ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తుందని అన్నారు. కన్నాల గ్రామపంచాయతీలో అనర్హులకు చేసిన పట్టాలను రద్దు చేసి అర్హులకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు మణి రామ్ సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాల మహేందర్, గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఫ్రొబెల్ పాఠశాల ఉపాధ్యాయుడు జగన్ కు ఉత్తమ పురస్కారం



**గణపురం, సెప్టెంబర్ 06 (జనం సాక్షి):** గణపురం మండల కేంద్రం లోని ఫ్రొబెల్ పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ల చేతుల మీదుగా సుంకరి జగన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ప్రిన్సిపాల్ ,పబ్బ శివ శంకర్ గౌడ్ , డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం జగన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిని అభినందించిన కొండబత్తిని రాజేశం

**భీమదేవరపల్లి సెప్టెంబర్:06(జనం సాక్షి)** మండలంలోని ట్రస్మ ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సిలోయం పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రజిత అశోక్ ను భీమదేవరపల్లి ట్రస్మ జనరల్ సెక్రటరీ కొండబత్తిని రాజేశం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 25 ఏళ్లుగా విద్యారంగంలో అశోక్ – రజిత దంపతులు సేవలు అందిస్తూ, పల్లె ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతాభావాలను పెంపొందించేలా వీరి కృషి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించడం స్థానికులకు గర్వకారణమని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరెన్నో బహుమతులు, గుర్తింపులు సాధించాలని ఆకాంక్షించారు.

# తాడిచర్ల శ్రీ సాయి వాణి టీచర్స్ కు సన్మానం

## టీచర్స్ డే సందర్భంగా



**మల్హర్,సెప్టెంబర్ 06(జనంసాక్షి)**భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని శ్రీసాయి వాణి విద్యానికేతన్ పాఠశాల లో టీచర్స్ డే సందర్భంగా స్కూల్ లోని ఉపాధ్యాయురాలను విద్యార్థులు శాలువాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ సూపరడెంట్ వీరమనేని సంపత్ రావు మాట్లాడు చూ విద్యార్థుల భవిష్యత్ కు మొదట పునాది వేసేది ఉపాధ్యాయుడే అని అన్నారు. మా పాఠశాలలో చదివి ఈ రోజు జిల్లా స్థాయిలో బెస్ట్ టీచర్ గా అవార్డు తీసుకోవటం మా పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు తయారు చేస్తూ విద్యా బోధన ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి



**చిట్యాల సెప్టెంబర్ 6( జనంసాక్షి )**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు ఉపాధి కూలీలు ఎండను సైతం లెక్కచేయకుండా అర్ధాకలితో పస్తులు ఉంటూ ఉపాధి పనులు చేస్తే ప్రభుత్వం కూలి డబ్బులు మంజూరు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు .సంబంధిత మండల ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కూలీలకు సకాలంలో డబ్బులు అందడం లేదని ఆరోపిస్తున్నాం. కూలీలు పస్తులు ఉండి పనులు చేస్తే కూలీ డబ్బులు రాకపోవడంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పటికైనా ప్రభు త్వం అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులు మంజూరు చేసే వారి అకౌంట్లలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలి

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి )** :బాల్య వివాహాల వాళ్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్కోప్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వేముల అజిత్ కుమార్ అన్నారు.సమాజంలో ఇంకా పూర్తిగా నిర్మూలించబడని ప్రధాన సమస్యల్లో బాల్య వివాహం ఒకటి అని, చిన్నారుల బాల్యాన్ని హరిస్తూ, వారి చదువుకు, ఆరోగ్యానికి, భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగించే ఈ సమస్యను అరికట్టడానికి స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఘన్పూర్ స్టేషన్ పట్టణకేంద్రంలోని ఒయా సిస్ హైస్కూల్ లో అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్యవివాహ నిరోధక చట్టం 2006 గురించి వివరించారు. చిన్న వయస్సు లో వివాహం చేసుకోవడం వల్ల వచ్చే ప్రతికూల పరిణా మాలు %-% చదువులో ఆటంకం, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, ముఖ్యంగా బాలికల భవిష్యత్తుపై పడే భారాలు %-% గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పెసర సతీష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, చిన్నారులు తమ కుటుంబాల్లో, గ్రామాల్లో మార్పు తీసుకురాగల శక్తి ఉన్న వారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి




**భూపాలపల్లి, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** జర్నలిస్ట్ ల సంక్షేమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నేషనల్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అన్నారు .ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ హెూటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఎన్ యూజే(ఐ) కార్యవర్గ సమావేశం ఏపీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ యూజే (ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ,ప్రధాన కార్యదర్శి నారాయణ తివారి,జాతీయ కార్యవర్గ సభ్యులు,టిఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం,రాష్ట్ర కమిటీ సభ్యులు పావుశెట్టి శ్రీనివాస్, తడుక సుధాకర్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సురేష్ శర్మ, పురుషోత్తం మాటాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం,భద్రత పలు అంశాల పై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు.ఎన్ యూ జే (ఐ) గత 52 సంవత్సంలుగా దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు.పురుషోత్తం మాట్లాడుతూ టి ఎస్ జే యూ తెలంగాణలో జర్నలిస్ట్ ల పక్షాన అండగా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే తమ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద భీమా కల్పించామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నూతన అక్రిడేషన్లు ఇవ్వడం లేదని తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోట కల్పించాలని,ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ని రాష్ట్రాలు 23 రాష్ట్రాలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు ,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,మారపెల్లి చంద్రమౌళి, పల్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి , సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలం కొంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వంగ లక్ష్మీ, బోలవేని ఓదెలు, మల్కాపురం యాదగిరి మూల లక్ష్మీ కుటుంబ సభ్యులను ఓదార్చిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు .చనిపోయిన వారి చిత్ర పటాల దగ్గర పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పాతూరి రాజిరెడ్డి ఇంటికి వెళ్లి రాజిరెడ్డి పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొ న్నారు. ఆయా కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్య పడొద్దని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్ర మాలల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# వేలంలో లడ్డు రూ.1,75,550లకు దక్కించుకున్న లక్ష్మణ్ నాయక్



**రాయపర్తి,సెప్టెంబర్ 06(జనంసాక్షి):** మండలంలోని బాలాజీ తండాలో బాలాజీ బంజార యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డును తండాకు చెందిన భానోతు లక్ష్మణ్ నాయక్ రూ. 1,75,550లకు దక్కించుకు న్నారు.. ఆయన గత నాలుగేళ్ల నుంచి వేలంలో లడ్డును దక్కించుకుంటున్నారు.ఈ ఏడాది సైతం ఆయనకే దక్కడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.వినాయకుని ఆశీస్సులు తమ కుటుంబంపై ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. దేవుని వద్ద లడ్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు భానోతు సోమ్లా నాయక్, గుగులోతు నాదం,భానోతు భిక్షపతి,యూత్ సభ్యులు క్రాంతి నాయక్,తేజ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**పాలకుర్తి, సెప్టెంబర్ 06(జనంసాక్షి)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని బమ్మెర గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జలగం నాగభూషణం. దార శంకరయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రామ్మోహన్రావు, నరసింహస్వామి, లావణ్యకుమారి, నూర్జాహన్ బేగం లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దార నాగయ్య. లక్ష్మీ. తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 6(జనం సాక్షి): మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలమేరకు మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి సహకారంతో జల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన నాంపల్లి చిన్న నర్సయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యంను శనివారం ఆర్థిక సహాయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు, మాజీ సర్పంచ్ జరుపుల మారిబిక్షం, కొంకాల భద్రస్వామి, జరుపుల ప్రవీణ్, స్వామి, ఏకాంబరం, నాంపల్లి రవీందర్, రామకృష్ణ, మహేందర్, రజనీకార్ రెడ్డి, సముద్రాల బిక్షపతి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇండ్ల సునీల్, జక్క రవి, పిల్లల వీరన్న, మెండె విజేందర్, కొర్ర శివ, విజయ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలి




**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 6(జనం సాక్షి ):**-ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో విశ్రాంతి భవన ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ మాట్లాడు తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యం గా పని చేయాలని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ చేపట్టిన యూరియా కొరత రాస్తా రోకో లో ఎటువంటి నిజం లేదని అన్నారు. దుష్ప్రచారం కాంగ్రెస్ పార్టీ కండిస్తూన్నదని అన్నారు. వెంకటాపురం మండలం లో యూరియా ఖరీఫ్ సీజన్ కు 800 మెట్రిక్ టన్నులు వినియోగం ఉండగా, ఇప్పటికి 600వందల మెట్రిక్ టన్నులు యూరియా మండలంలో నిల్వ ఉందని అన్నారు. అదనపు నిలువ కొరకు పారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ద్రుష్టి కి తీసికెళ్లగా ఆయన తక్షణమే స్పందించి వ్యవసాయ శాఖ వారితో సంప్రదించి అదనంగా 30మెట్రిక్ టన్నులు నిలువ పెంచుట కొరకు హామీ ఇచ్చా రు. రాబోయే ఎన్నికల్లో ప్రజల ను మభ్య ెదుకు బిఆర్ ఎస్ పార్టీ ప్రయత్నిస్తుందని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేదంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో పరాజయం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చిట్టీమల్ల దేవా సహాయం, యాసం రమేష్, సురేష్, బోట విజయ్, షేక్ సంసద్దీన్, బొల్లె పురుషోత్తం, సువ్వ వెంకటేష్, చెల్లూరి పండు రైతులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్- టిఎల్ఎం మేళ

## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన

**ఏటూరునాగారం,సెప్టెంబర్ 06(జనంసాక్షి).**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల లో గణిత భాష విద్యాసామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం మండల స్థాయి లో ఎఫ్ఎల్ఎన్ – టిఎల్ఎం మేళా 2025 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రం ఏటూరునాగారం లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య అధ్యక్ష వహించి, టిఎల్ఎం మేళాను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. మండలం లో వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులను విద్యార్థుల స్థాయికి అనుగుణంగా సులభరీతిలో బోధించేందుకు విద్యార్థుల గుణాత్మక అభ్యసనకు వీలుగా బోధించేందుకు వినూత్న రకాలైన టీచింగ్ లెర్నింగ్మెటీరియల్ తయారు చేసుకొచ్చి మండల స్థాయిలో నిర్వహించిన టిఎల్ఎం మేళా పోటీలలో ప్రదర్శించారు. తెలుగు విభాగంలో డి ప్రవళిక రామన్నగూడెం ప్రథమ స్థానం, ఎస్ స్రవంతి ఎంపీయుపీఎస్ శంకరాజుపల్లి ద్వితీయ ద్వితీయ స్థానం, గణితం విభాగంలో ఎస్. స్రవంతి ఎంపీ యుపిఎస్ శంకరాజుపల్లి ప్రథమ స్థానం,ఎ రాజేందర్



ద్వితీయ ఎంపీపీ ఎస్ ఇప్పలగడ్డ ఆంగ్లము విభాగము, పి రాజశేఖర్ ప్రథమ స్థానం ఎంపీపీస్ నార్త్, బి ప్రవీణ్ ద్వితీయ ఎంపీపీఎస్ రామ్ నగర్ పరిసరాల విజ్ఞానం విభాగంలో బి ప్రవీణ్ ప్రథమ ఎంపీపీస్ రాంనగర్, టీ నీలిమ ద్వితీయ ఎంపీపీస్ అంబేద్కర్ నగర్మరియు ప్రత్యేక బహుమతి డి సౌజన్య ఎంపీపీస్ ఏటూరునాగారం, బి సారంగపాణి ఎంపీపీస్ నార్త్ పై ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాకు ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయి ఎంపికైన వారికి ఎంఈవో కొయ్యడ మలయ్య ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపి జిల్లా స్థాయిలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘ మండల బాధ్యులు మంచర్ల వీరభద్రం, ఎస్ కె రహీం, ప్రసాద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి




## ఏపీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి అశోక్

**తొర్రూరు, సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**
సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వాలు ప్రకటించాలని అంబేద్కర్ పూలే సావిత్రిబాయి సంఘం (ఏపీఎస్ఎస్) వ్యవస్థాపకులు తలారి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామం లోఏర్పాటు చేసిన ఆది గురువులు అయినా మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాల సమర్పించిన తలారి అశోక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఈ దేశానికి విద్యనందించిన మొదటి గురువులైన పుణ్య దంపతులు సావిత్రిబాయి పూలే లో అని కొనియాడారు. ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల వారితో పాటు ముఖ్యంగా మహిళలకు విద్యను అందించుట కొరకు ఎన్నో అవమానాలకు గురి అయిన బాధపడకుండా విద్యను నేర్పిన మహెూన్నత వ్యక్తులు సావిత్రి బాయి పూలే అని అన్నారు. మహిళలకు చదువు నేర్పడానికి ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసిన మహనీయులు అని వారి ప్రోత్సలంతోనే నేడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు మహిళలకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వాలు స్పందించి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సుంచు కుమార్, రాయిపల్లి వెంకటేశ్వర్లు, పిండిపోలు రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పగూడెం వార్డులలోని మౌలిక సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి ) :**మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో 11, 12వ వార్డు లలో మౌలికమైన సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి రెండు వార్డులలో సర్వే చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులు పూర్తిగా అధ్వానంగా మారాయని సరయిన డ్రైనేజీ లేక రోడ్లపైనే మురుకు నీరు చేరుతుందని దీనివలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వలన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అన్నా రు.వార్డులలో సరైన నల్ల నీళ్లు రావడంలేదని, కొంతమేర వచ్చిన రోజువారి అవసరాలకు నీళ్లు సరిపోవడం లేదని అన్నారు. వార్డులలో పాత బావులు ఉండటం వలన చెత్తాచెదారం చేరి దోమలు ప్రజలపై స్వైర విహా రం చేస్తున్నాయని అన్నారు.తక్షణమే సంబంధిత అధి కారులు స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో ప్రజలందరితో కలిసి గ్రామపంచాయతీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియంనాయకులు ఇర్రి అహల్య,రమేష్,యాకయ్య, మంద మహేందర్, దైద కుమార్, దైద ఎల్లయ్య, దామె ర నవీన్, బైరపోగు లక్ష్మి,రజిత, సింగపురం ఉపేంద్ర, దామెర లత తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ క్యాన్లను పంపిణీ చేసిన చౌదర్ పల్లి సతీష్



**లింగాల గణపురం, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి ) :** లింగాల ఘనపూర్ మండలం లోని మాణిక్యాపురం గ్రామంలో బీజేపీ జనగామ జిల్లా కార్యదర్శి చౌదర్ పల్లి సతీష్ గ్రామంలోని ప్రజలకు సుమారు 300 వందల వాటర్ క్యాన్లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భం గా గ్రామ ప్రజలు చౌదర్ పల్లి సతీష్ ను అభినందించా రు. అదేవిధంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో సతీష్ ముందు ఉంటారని, ప్రజల మనిషిగా అందరిని కలుపుకుని పోతారని తెలిపారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ ప్రజలకు సేవా చేసే అవకాశం కలిగిందని, గ్రామంలో సేవ కార్యక్రమాలు ఎల్లప్పుడూ చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాణిక్యపు రం బీజేపీ గ్రామశాఖఅధ్యక్షుడు బండ ఆంజనేయులు, బీజేవైఎం రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ దూసర విజయ కుమార్, వడగం రాజేష్,రాగం బాలరాజు, వడగం కరుణాకర్, వడగం హరీష్, మరి కుక్కల ప్రశాంత్, బడికే మల్లేష్, చౌదర్పల్లి మహేందర్, చౌదర్పల్లి రవి, బడికే కర్ణాకర్, బడికే చంద్రం,రాగం భాను,నర్ర అజయ్ రెడ్డి, మరి కుక్కల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం మధ్యాహ్నం ఒంటి గంట మూసివేత

**భీమదేవరపల్లి సెప్టెంబర్:07(జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గల కొత్తకొండ గ్రామంలో ప్రసిద్ధి చెందిన.క్షేత్రం వీరభద్రస్వామి అలయంలోఆదివారం రోజు ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే స్వామి వారి పూజలు నిర్వహించి,అనంతరం ఆలయ ద్వారాలు మూసివేయనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.తిరిగిసోమవారం తెల్లవారుజామున ఆలయ పునఃప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం ఉదయం 6 గంటల నుండి ఆలయంలో యథావిధిగా అభిషేకాలు,అర్చనలు ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయని కార్యనిర్వహణాధికారి పి.కిషన్ రావు తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆలయ కమిటీ సభ్యులు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి ) :**మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన మీస (సుంక) కొమురయ్య ఇటీవల మృతి చెందడం జరిగిం ది. విషయం తెలుసుకున్న హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు మృతుడికుటుంబాన్ని పరామర్శించి,కుటుం బాన్ని పరామర్శించి, వారికిసహాయంగా ఒక క్వింటాల్ బియ్యం ఇవ్వడం జరిగింది. హనుమాన్ ఆలయ కమి టీ సభ్యులు ఇనుగాల సంపత్ రెడ్డి, వంగ శ్రీనివాస్, దొంతూరి రవి ,తాళ్ళపెల్లి కిషోర్, ఇనుగాల రాజిరెడ్డి, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, పొన్న రాజు, కోట వాసు, తాళ్ళ పెల్లి లింగమూర్తి, బత్తిని రాజు, చెరుకు స్వామి, కోట మల్లయ్య,తాళ్ళపెల్లి రాంబాబు, ఇనుగాల రవీందర్ రెడ్డి , జాలిగపు నాగరాజు, పొన్న ఎల్లయ్య, కంచర్ల మనోహర్, బత్తిని సాయిబాబా,బత్తిని నాగేష్ , తాళ్ళ పెల్లి త్రిశూల్, మృతుడి కుమారులు మీస రాజు, మీస శంకర్,మీస అనిల్ పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల ఓటర్ లిస్టులు డ్రాఫ్ట్ పబ్లికేషన్

## ఎంపీడీవో నల్ల శ్రీవాణి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** త్వరలో జరగనున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టులు, పోలింగ్ కేంద్రాల వివరాలను డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసినట్లు ఎంపీడీవో నల్ల శ్రీవాణి తెలిపారు. శనివారం మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డులపై డ్రాఫ్ పబ్లికేషన్ లిస్టులను అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్టు రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శన

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో



**మల్హార్,సెప్టెంబర్06(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శనివారం రోజున ఎంపిటిసి ,జడ్పిటిసి ఫోటో ఎలక్ట్రోల్ రోల్స్, పోలింగ్ స్టేషన్ ల జాబితాలు మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో నోటీసు బోర్డు పై ప్రదర్శించారు. జాబితా పై ఎలాం టి అభ్యంతరాలు ఉన్న రాత పూర్వకంగా తెలియజేయండి అని తెలిపారు.మండలం లోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో 8వ తేదీన ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయడమైనది అని ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి తెలిపారు.

## పర్వత వర్దిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):**గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్దిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి పూజలు చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పంచాయతీ రాజ్ అధికారులు, సింగరేణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుట్టలమ్మ కుంటలో ఘనంగా గణపతుల నిమజ్జనం

- నిమజ్జనాలను పర్యవేక్షించిన విద్యుత్ డిఈ వై రాంబాబు
- విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు
- శాంతియుతంగా జరిగేలా పోలీసుల పర్యవేక్షణ
- శోభాయాత్రలో కోలాటాలు నృత్యాలతో సందడి



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 06 ( జనం సాక్షి ) :స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పుట్టలమ్మ కుంట వద్ద అధికారులు ఏర్పాటు చేసిన క్రేనుల సహా యంతో గణపతుల నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఘనపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నిమజ్జనం మూడవ రోజురాత్రి విద్యుత్ భద్రతా ప్రమా ణాలను పరిశీలిస్తూ డివిజన్ మొత్తం ఘనపూర్ డిఈ వై రాంబాబు గస్తీ నిర్వహించారు. శాంతియుతంగా గణేష్ నిమజ్జనాలు జరిగేలా మున్సిపల్ అధికారుల తో, ఏసిపి భీమ్ శర్మ, సీఐ వేణు, ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్, రాజేష్, మనీషా తో పాటు పోలీస్ సిబ్బంది నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిఈ రాంబాబు ఘనపూర్ మున్సిల్ కేంద్రంతో పాటు చిల్పూర్, జాఫర్గడ్,పాలకుర్తి టౌన్, రూరల్,కొడకండ్ల మండలాల పరిధిలోని ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది గణేష్ నిమజ్జనం మొదటి రోజు గురువారం రాత్రి నుండి శనివారం వరకూ విధులు నిర్వహించి మూడో రోజు కూడా నిమ జ్జనం ఏర్పాట్లలో పాల్గొంటూ బాధ్యతతో పనిచేస్తూ భద్రతా ప్రమాణాలను తాము పాటిస్తూ వినియోగదా రులను కూడా అవగాహణ కల్పించే తీరును ప్రత్యేకం గా అభినందించారు. గణేష్ నవరాత్రులు విద్యుత్ భద్రతాప్రమాణాలతో గణనాథునిదీ వెనలతో ప్రశాంతం గా ముగుస్తున్నందున ప్రత్యేక చొరవతో పని చేసిన విద్యుత్ సిబ్బందితో పాటు సహకరిం చినఉత్సవకమిటీని ర్వాహకులు,మున్సిపల్, పం చాయి తీసి బ్బంది, పోలీసు శాఖతో పాటు భాగస్వామ్యంలో భాగమైన వివిధ శాఖల ఉద్యోగులనుకార్మికులను అభినందించా రు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి,పాలకుర్తి,ఏడిఈ శ్రీవాస్, ఏఈలు శంకర్, శివ కుమార్,లక్ష్మీ నారాయణ,విశ్వ సాహితీ, రణధీర్, సత్తయ్య,రాకేష్,ఎస్ఐ నవీన్ కుమార్,ఫోర్మెన్ జావీద్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లకావత్ రామాచారి,లైన్ ఇన్స్పెక్టర్లు నీలం ఐలేష్,ఒడ్డేపల్లి యాదగిరి,అల్వాల మహేందర్ రెడ్డి,పూజారి రమేష్,లైన్మెన్ లు సందీప్, వాసం శ్రీధర్, అశోక్, ప్రభాకర్, నాగరాజ్, రామకృష్ణ, అన్వర్ పాష, అన్మాన్డ్ అశోక్,కృష్ణ,సురేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనల్ ఓటర్ల జాబితా ప్రదర్శన



**కాసిపేట సెప్టెంబర్ 6 (జనం సాక్షి )**కాసిపేట మండల అభి వృద్ధి కార్యాలయంలో రెండవ సాధన ఎన్నికల్లో 2025 ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా శనివారం ఎంపిటిసి ఫైనల్ ఓటర్ల ఫోటో జాబితా మరియు ఫైనల్ పోలింగ్ స్టేషన్లో జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో నోటిస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృ ద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, ఎంపీ ఓ, సప్తార్ అలీ సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** బాధిత కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య బాలాజీ తండ్రి భూక్య దేవల ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మండలంలోని అక్కల్ చెడ గ్రామం కట్టయ్యపల్లిలో ట్రాక్టర్ ప్రమాదంలో ఇటీవల మరణించిన మంకు శశిరేఖ కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుమారులు మంకు మల్లా రెడ్డి, కర్నాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి లను పరమర్శించారు. బొంత కుమార్ తల్లి కనకమ్మ గత కొద్దిరోజుల క్రితం మరణించగా ఆయనను పరామర్శించారు. మండల కేంద్రంలో అంద్ర లక్ష్మీ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులైన అంద్ర రాంరెడ్డి-విజయలను పరామర్శించారు.బొంత సురేష్ తల్లి బొంత సారమ్మ గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ సతీమణి జీవిత శస్త్ర చికిత్స చేయించుకోగా ఆమెను పరామర్శిం చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల అధ్య క్షులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సదస్సు పోస్టర్ల విడుదల



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06(జనంసాక్షి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నేడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే సదస్సు సంబంధిత పోస్టర్లను రామకృష్ణా పూర్ సివిల్ ఆఫీస్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా యూని యన్ నాయకులు వేతనాల పెంపు, వార్షిక లాభాల్లో 15% వాటా, పీ.ఎఫ్. బుక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదస్సులో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు పాల్గొని ప్రసంగించనున్నారని, అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జక్కుల శ్రీనివాస్, నరేష్, వెంకటేష్, ఆశీర్వాదం నర్సమ్మ, రాణి, సుజాత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రాదేశిక ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల సిద్ధం



**మహదేవపూర్: సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** త్వరలో నిర్వహించే మండల పరిషత్ జిల్లాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సాధారణ ఆఖస్మిక ఎన్నికలు 2025 సంవత్సరం కు గాను మహదేవపూర్ మండలంలో పదేనిమిది గ్రామపంచాయితీలకు 48 పోలింగ్ కేంద్రాలు ఒక్క పోలింగ్ కేంద్రానికి 529. ఓటర్లు చొప్పున మండలంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 25,434 మంది ఓటర్లు ఉన్నారని సహాయక జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలమేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి కల్పన తమ ప్రకటనలో పేర్కొన్నారు.